క్లుప్తంగా

సీపీతో విద్యార్థులు



హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కాగా, ఈ కార్యక్రమానికి బందోబస్తును పర్యవేక్షించేందుకు స్కూల్ ఆవరణకు వచ్చిన నగర పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్‌తో స్కూల్ విద్యార్థులు ఫొటోలు దిగేందుకు ఆసక్తి కనబరిచారు. సీపీతో కరచాలనం చేస్తూ సంబురపడ్డారు.

డీసీసీ భవన్‌లో హనుమాన్ చాలీసా పఠనం

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని కాంగ్రెస్ భవన్‌లో హనుమాన్ మాలధారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు హనుమాన్ చాలీసాను శుక్రవారం పఠించారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి పాల్గొని మాట్లాడారు. బీజేపీ.. ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

బీఆర్‌ఎస్ సభకు బైక్, ఆటో ర్యాలీ



కాజీపేట అర్బన్: కాజీపేట సెయింట్ గ్యాబ్రియల్ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ బహిరంగ సభకు బైక్ ర్యాలీ, శ్రీరాజరాజేశ్వరి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో ర్యాలీగా పలువురు బీఆర్‌ఎస్ నాయకులు బయలుదేరి వెళ్లారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించండి



నయీంనగర్: ప్రెస్‌క్లబ్ సభ్యులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని మంత్రి కేటీఆర్‌కు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన మంత్రి కేటీఆర్.. ఇళ్ల స్థలాల విషయంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కలిసి చర్చించి పరిష్కారం చూపాలని ఆదేశించారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రెస్‌క్లబ్ కోశాధికారి బోళ్ల అమర్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు మన్యపురి సుధాకర్, సుభాష్, బి.దయాసాగర్, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలు, ఈసీ మెంబర్లు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

గులాబీమయమైన ఆర్టీఏ జంక్షన్



ఖిలా వరంగల్: మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నగర పర్యటన నేపథ్యంలో వరంగల్ ఆర్టీఏ జంక్షన్ శుక్రవారం గులాబీమయమైంది. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రాలతో కూడిన భారీ కటౌట్లు, స్వాగత తోరణాలను ఏర్పాటు చేశారు. ఆర్టీఏ జంక్షన్ సమీపంలో ప్రభుత్వం కేటాయించిన ఎకరం స్థలంలో నిర్మించనున్న బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మరుపల్లి రవి, ముస్కమల్ల అరుణ, దిడ్డి కుమారస్వామి, సువర్ణ, ఉమ, పోశాల పద్మ, సోమిశెట్టి ప్రవీణ్, పల్లం పద్మ, బీఆర్‌ఎస్ నాయకులు ముస్కమల్ల సుధాకర్, సురేష్, దామోదర్, లీలావతి, దుబ్బ శ్రీనివాస్, నాగపూరి కల్పన, సంజయ్‌బాబు, శివ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

ఐనవోలు : బ్రహ్మోత్సవాల్లో భాగంగా మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అర్చకులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృతాలు, పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అలాగే నిత్యహోమం, బలిహరణం, సదస్యం నిర్వహించి తీర్థ ప్రసాద గోష్టి చేపట్టారు. రాత్రి ఒకే వేదికపై శ్రీలక్ష్మీనర్సింహస్వామి–శ్రీపద్మావతి అలమేల్ మంగ సమేత వేంకటేశ్వరస్వామి, గోదాకృష్ణులు, సీతారామచంద్ర స్వామి తిరుకల్యాణ మహోత్సవం నేత్రపర్వంగా జరిపించారు. పురవీధుల్లో రాత్రి స్వామి, అమ్మవార్లను ఊరేగించారు. ఆత్మకూరు వంశస్థులు ఉత్సవ, ధ్రువ అమ్మవార్లకు సుమారు రూ.5.21 లక్షల విలువైన బంగారు మంగళ సూత్రాలను సమర్పించారు.

బుద్ధుడి మార్గం అనుసరణీయం



కేయూలోని లైబ్రరీలో బుద్ధుడి విగ్రహానికి పూల మాలార్పణ చేసిన గాదె సమ్మయ్య, అధ్యాపకులు



కేయూలో పూలమాలార్పణ చేసిన కేయూ ప్రొఫెసర్ వెంకయ్య, సంఘం బాధ్యులు



కరీమాబాద్: తిమ్మాపూర్‌లో బుద్ధుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

కేయూ క్యాంపస్: బుద్ధుడి మార్గం అనుసరణీయమని కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య అన్నారు. బుద్ధుడి జయంతిని పురస్కరించుకొని క్యాంపస్‌లోని లైబ్రరీలో ఆవరణలో ఉన్న బుద్ధుడి విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేశారు. కార్యక్రమంలో కేయూ అంబేడ్కర్ స్టడీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఎల్‌పీ.రాజ్‌కుమార్, కేయూ అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ షమిత, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సుకన్య తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలి

కేయూ క్యాంపస్: బుద్ధుడు చూపిన మార్గంలో ప్రతీఒక్కరు నడవాలని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ వెంకయ్య సూచించారు. పౌర్ణమి జయంతి సందర్భంగా ఆల్‌మాల స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలోని సెంట్రల్ లైబ్రరీ ఆవరణలో ఉన్న బుద్ధుడి విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వరలక్ష్మి, ఆల్‌మాల స్టూడెంట్స్ అసోసియేషన్ కేయూ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వర్లు, బాధ్యులు విష్ణువర్ధన్, చందు అనిల్, సురేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో బుద్ధ జయంతి

కరీమాబాద్: 43వ డివిజన్ తిమ్మాపూర్‌లో గౌతమ బుద్ధుడి జయంతి వేడుకలను శుక్రవారం జరుపుకున్నారు. గ్రామంలో ఉన్న బుద్ధుడి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర నాయకుడు మిద్దెపాక ఎల్లయ్య మాట్లాడుతూ బౌద్ధం అంటే ఆలోచన, భవిష్యత్ ప్రణాళిక, మానవ జీవన విధానమని వివరించారు. కార్యక్రమంలో మేకల సూరయ్య, మండల సారయ్య, సమ్మయ్య, వెంకటస్వామి, రాములు, స్వామి, నాగరాజు, నారాయణ, సమ్మయ్య, జనార్దన్ పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌కు మేయర్, కలెక్టర్ల స్వాగతం





కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మేయర్ సుధారాణి, వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, పక్కన పట్నాయక్

వరంగల్ అర్బన్: మంత్రి కేటీఆర్‌ను నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జ్ కమిషనర్ ప్రావీణ్య, హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగర పర్యటనలో భాగంగా కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల మైదానానికి హెలికాప్టర్‌లో చేరుకున్న మంత్రి కేటీఆర్‌కు వారు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.



మొక్క అందిస్తున్న టీజీఓ నాయకులు

మంత్రి కేటీఆర్‌ను కలిసిన టీజీఓ నాయకులు

హన్మకొండ అర్బన్: నగర పర్యటనకు విచ్చేసిన మంత్రి కల్వకుంట్ల తారకరామారావును ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీఓ కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు నేతృత్వంలో తెలంగాణ గెజిటెడ్ అధికారులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమొక్క అందించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరుమాండ్ల రాజేష్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి కోల రాజేష్‌కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రేపు బీఎస్పీ తెలంగాణ భరోసా సభ



సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నయీంనగర్: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్.ప్రవీణ్ కుమార్ సారథ్యంలో ఈనెల 7వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మైదానం జరగనున్న తెలంగాణ భరోసా సభకు ప్రజలు తరలిరావాలని పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు పిలుపునిచ్చారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సభకు ముఖ్యఅతిథిగా బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, యూపీ మాజీ ముఖ్యమంత్రి మాయావతి హాజరుకానున్నారని తెలిపారు. అంబేడ్కర్ ఆలోచన ప్రకారం చిన్న రాష్ట్రాల ఏర్పాటుతో అభివృద్ధి సాధ్యమవుతుందని భావించి తెలంగాణకు అనుకూలంగా 36 మంది బీఎస్పీ ఎంపీలతో లిఖితపూర్వకంగా పార్లమెంట్‌లో ప్రణబ్‌ముఖర్జీ కమిటీకి లేఖ ఇచ్చిన మొట్టమొదటి జాతీయ పార్టీ బీఎస్పీ అని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొల్లంపల్లి సారయ్య, సుజాత, వసుల వినయ్, శ్రీనివాస్, రాజ్, రవిందర్, మోనిక తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మహాసభ



నయీంనగర్: విద్యారంగంలో కాషాయీకరణ, వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ విధానాలను నిరసిస్తూ మే 27, 28 తేదీల్లో నిర్వహించనున్న అఖిల భారత విశ్వవిద్యాలయాల విద్యార్థుల మహాసభను జయప్రదం చేయాలని నిర్వహణ కమిటీ నాయకులు సునీల్, గణేష్, అవినాష్, జైసింగ్ రాథోడ్ కోరారు. ఈమేరకు హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై చర్చ, కార్యాచరణ ఉంటుందని తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో శివకుమార్, అనిల్, వినోద్, అర్జున్ పాల్గొన్నారు.

సీడీఎంఏకు అధికారుల స్వాగతం





సీడీఎంఏ సత్యనారాయణకు మొక్క అందజేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ శ్రీవత్స కోట

కరీమాబాద్: హనుమకొండ పర్యటనలో భాగంగా శుక్రవారం వరంగల్ కలెక్టరేట్‌కు వచ్చిన రాష్ట్ర పురపాలక శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ (సీడీఎంఏ) ఎస్.సత్యనారాయణకు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈమేరకు కలెక్టర్ ప్రావీణ్య బొకేతోపాటు పూలమొక్క, అడిషనల్ కలెక్టర్లు శ్రీవత్స కోట, అశ్విని తానాజీ వాకాడేలు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.



అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ..

కష్టజీవుల విముక్తి ప్రదాత కారల్‌మార్క్స్

ఖిలా వరంగల్: కష్టజీవుల విముక్తి ప్రదాత కారల్ మార్క్స్ జీవితాన్ని ప్రతీఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి సూచించారు. వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శరత్ అధ్యక్షతన కారల్‌మార్క్స్ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది మేధావులు, కార్మిక సంఘాల నాయకులు, కళాకారులు, రాజకీయ పార్టీల నాయకులు మార్క్స్ సిద్ధాంతాలను అనుసరిస్తూ ముందుకు వెళ్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సంగి ఎలేందర్, రాజేందర్, మహేష్, అక్రమ్, రాములు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కారల్‌మార్క్స్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

సోషల్ మీడియా కార్యాలయానికి అనుమతి



క్రికెట్ విజేత జట్టుకు ప్రైజ్‌మనీ అందజేస్తున్న మంత్రి తారకరామారావు

హసన్‌పర్తి: వర్ధన్నపేట నియోజకవర్గంలో సోషల్ మీడియా కార్యాలయం ఏర్పాటుకు మంత్రి కల్వకుంట్ల తారకరామారావు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని వర్ధన్నపేట నియోజకవర్గంలో ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాకతీయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేసీఆర్ కప్ క్రికెట్ పోటీల విజేతలకు మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా షీల్డ్‌లు అందజేశారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో మధు తండా జట్టు (విన్నర్), జయగిరి జట్టు (రన్నర్), వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 7వ డివిజన్ (విన్నర్), 47వ డివిజన్ (రన్నర్)గా నిలిచాయి. కిట్స్ కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో విజేతలకు మంత్రి కేటీఆర్ షీల్డ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఆరూరి విశాల్ విజ్ఞప్తి మేరకు సోషల్ మీడియా కార్యాలయానికి అనుమతి ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్, చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కార్పొరేటర్లు సునీల్, షీబారాణి, రజిత, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు నరెడ్ల శ్రీధర్, పావుశెట్టి శ్రీధర్, వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, రైతు బంధు సమితి కోఆర్డినేటర్ అంచూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ప్రతిపక్ష పార్టీల నాయకులు

- నగరంలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టులు

వరంగల్: మంత్రి కేటీఆర్ నగర పర్యటన సందర్భంగా ప్రతిపక్ష పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. కేటీఆర్ నగరానికి వస్తున్నందున రోడ్లపై రాస్తారోకోలు, ధర్నాలు, నిరసనలు నిర్వహించే అవకాశాలున్నాయని భావించిన పోలీసు యంత్రాంగం.. ఆ రెండు పార్టీల నాయకులను గురువారం రాత్రి అదుపులోకి తీసుకుని వరంగల్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీసు స్టేషన్లకు తరలించింది. ముఖ్య నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, కాంగ్రెస్ నాయకుడు మీసాల ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

నేతల ముందస్తు అరెస్టు

హన్మకొండ: బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మను హంటర్‌రోడ్డులోని ఆమె స్వగృహంలో హౌస్ అరెస్టు చేశారు. అలాగే, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డిని ఎన్జీవోస్ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో పోలీసు నిర్బంధంలో ఉంచారు. ఇంకా పలువురు నేతలు, ముఖ్య నాయకులను గురువారం రాత్రి అరెస్టు చేసి వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

కేయూలో..

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని పలు విద్యార్థి సంఘాల బాధ్యులను పోలీసులు ముందస్తుగా గురువారం రాత్రి అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఏబీవీపీ కేయూ ఇన్‌చార్జ్ చెల్పూరి శ్రీకాంత్, టీజేవీపీ నాయకుడు రంజిత్, బీఎస్‌ఎఫ్ ఉమ్మడి జిల్లా నాయకుడు కాడపాక రాజేందర్, కేయూ బీసీ విద్యార్థి సంఘం ఇన్‌చార్జ్ ఆరెగంటి నాగరాజు, ఏబీవీపీ నాయకులు నిమ్మల రాజేష్, అంబాల కిరణ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే, శుక్రవారం బీఎస్‌ఎఫ్ కేయూ ఇన్‌చార్జ్ బొట్ల మనోహర్, ఏబీఎస్‌ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు బండి రాకేష్, రజక సంఘం బాధ్యుడు కొండరాజు ప్రశాంత్‌ను అరెస్టు చేశారు. అలాగే, బహుజన సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటేరు చక్రిని పోలీసులు అరెస్టు చేసి సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అలాగే, కాకతీయ యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్, బీఎస్‌ఎఫ్ కేయూ అధ్యక్షుడు ఇల్లెపెల్లి ప్రశాంత్‌ను అరెస్టు చేశారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: మంత్రి కేటీఆర్ పర్యటనను పురస్కరించుకుని పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, 66వ డివిజన్ కార్పొరేటర్ శివకుమార్, వెంకటస్వామి జె.రవీందర్, కోడెల మురళి, మేకల రవిందర్, కుక్కమూడి మల్లయ్య, భరత్, మేకల హరిశంకర్, రాంచంద్రారెడ్డి, తాళ్ల రమేష్ ఉన్నారు.

కాజీపేటలో..

కాజీపేట: పలువురు బీజేపీ నాయకులను శుక్రవారం తెల్లవారు జామున కాజీపేట పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చిత్ర నర్సింగ్ గౌడ్‌తోపాటు తిలక్, భగవాన్ దాస్ ఉపాధ్యాయ, కోవెల జీవన్ ప్రకాష్, మామిడాల నరేందర్, ఉడుతల బాబురావు తదితరులను అరెస్ట్ చేశారు.

న్యూశాయంపేటలో..

కాజీపేట అర్బన్: గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ పరిధిలోని న్యూశాయంపేటకు చెందిన బీజేపీ నాయకుడు రామిండ్ల బాబుతో సహా పలువురిని గురువారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేసి సుబేదారి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



ఇంతేజార్‌గంజ్ పీఎస్‌లో బీజేపీ నాయకులు



రావు పద్మను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



విష్ణుప్రియ గార్డెన్ వద్ద తిరుపతియాదవ్, ప్రశాంత్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు



హసన్‌పర్తి పీఎస్‌లో కాంగ్రెస్ నాయకులు



మడికొండ పోలీసు స్టేషన్‌లో నాయకులు

ఖిలా వరంగల్‌లో..

ఖిలా వరంగల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణగదొక్కే ప్రయత్నం చేయడం సరికాదని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ అన్నారు. మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా గురువారం అర్ధరాత్రి టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్‌తోపాటు బీజేపీ, కాంగ్రెస్ నేతలను వరంగల్ మిల్స్‌కాలనీ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో రవీందర్, ప్రభాకర్, అరుణ్ ఉన్నారు.

మడికొండలో..

మడికొండ: ప్రతిపక్ష పార్టీల నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం శోచనీయమని మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తొట్ల రాజుయాదవ్ విమర్శించారు. అరెస్టయిన వారిలో తొట్ల రాజుయాదవ్, గుర్రం అమర్‌నాథ్, బైరి లింగమూర్తి, వస్కుల శంకర్, నీలం వేణుయాదవ్, వస్కుల నాగరాజు, జిట్ట చంటి, పెనుకుల వినయ్, రమేష్, బీజేపీ నాయకులు ముత్రోజు సురేష్, గడ్డం మహేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు పసునూరి శ్రీనివాస్, వస్కుల దేవేందర్ తదితరులు ఉన్నారు.



కాజీపేట పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు



సుబేదారి పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకులు



మిల్స్‌కాలనీ పీఎస్‌లో కాంగ్రెస్, బీజేపీ నాయకులు

కాజీపేటలో దారిమళ్లుతున్న సబ్సిడీ గ్యాస్

- హోటళ్లలో పెరిగిన అధిక వాడకం
- కొరవడిన అధికారుల నియంత్రణ

కాజీపేట: గృహావసరాలకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ గ్యాస్ కాజీపేట పట్టణంలో పక్కదారి పడుతోంది. ఇళ్లలో వాడాల్సిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య వ్యాపార అవసరాలకు వాడుకుంటున్నారు. అధిక ధరలకు బ్లాక్‌లో అమ్ముతుండటం సర్వత్రా చర్చనీయంశంగా మారింది. ఎలాంటి దాపరికం లేకుండా బహిరంగంగా జరుగుతున్న ఈ తతంగంపై సివిల్ సప్లయ్ అధికారుల నియంత్రణ పూర్తిగా కరవైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో ఉన్న చిరువ్యాపార సంస్థల నుంచి మొదలుకొని పెద్ద హోటళ్ల దాకా గృహ అవసరాలకు ఉపయోగపడాల్సిన గ్యాస్‌ను జంకుబొంకు లేకుండా వ్యాపారులు తమ వాణిజ్య అవసరాల కోసం వినియోగిస్తున్నారు. అధికారుల ఉదాసీన వైఖరిని అలుసుగా తీసుకుని కొంతమంది గృహ అవసరాలకు వినియోగించాల్సిన గ్యాస్‌ను ఇళ్లలో నిల్వ చేసుకుని నెట్టుడు బండ్లు, టీస్టాళ్లు, చిన్న, పెద్ద హోటళ్లకు అధిక ధరలకు సప్లై చేస్తూ ఎక్కువ మొత్తంలో ఆర్జిస్తున్నారు. మరికొంతమంది సబ్సిడీ గ్యాస్‌ను వాహనాల్లో ఫిల్లింగ్ చేయించుకుంటూ వాడుకుంటున్నారు. పట్టణంలో 50కిపైగా హోటళ్లు ఉంటే మూడొంతులకు పైగా సబ్సిడీ గ్యాస్ వినియోగమే జరుగుతోంది. గతంలో నిబంధనలు అతిక్రమించి రోడ్లపై టీస్టాళ్లు, తినుబండారాల వ్యాపారులపై ట్రాఫిక్ పోలీసులు దాడి చేసి మెటీరియల్‌ను పోలీసుస్టేషన్‌కు తరలించగా 8గ్యాస్ సిలిండర్లు గృహ అవసరాలవే ఉండటం గమనార్హం. సివిల్ సప్లయ్ అధికారులు స్పందించి ఆకస్మికంగా దాడులు చేసినట్లయితే సబ్సిడీ గ్యాస్ నిత్యం ఏమేరకు దుర్వినియోగం అవుతుందో బహిర్గతమవుతుందని పలువురు చెబుతున్నారు. తోపుడు బండ్లపై చిరుతిండ్లు తయారు చేసి విక్రయించే వ్యాపారులు, పలు హోటళ్లలో కూడా సబ్సిడీ సిలెండర్లనే వినియోగిస్తున్నారు. సామాన్యులు అడిగితే చీదరించుకునే గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు.. హోటళ్లకు సబ్సిడీ సిలిండర్లను ఎలా సప్లయ్ చేస్తున్నారో అధికారులకే తెలియాలని స్థానికులు అంటున్నారు. కాజీపేట పట్టణంలో పదికిపైగా గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రాలు పని చేస్తున్నాయి. కార్లలోనూ గ్యాస్‌ను నింపుతున్నారు. ఇవన్నీ తెలిసినా అధికారులు ఎందుకు దాడులు చేయడంలేదోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు స్పందించి సబ్సిడీ గ్యాస్ అక్రమార్కులపై దాడులు చేసి నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.



కాజీపేట - సోమిడి రోడ్డులోని ఓ హోటల్‌లో సబ్సిడీ గ్యాస్ వినియోగిస్తున్న దుకాణాదారుడు

ఘనంగా దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన

మడికొండ: కాజీపేట మండలం రాంపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా జరుగుతోంది. శుక్రవారం రేణుక ఎల్లమ్మ మహంకాళి – బీరప్ప స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్‌యాదవ్ హాజరయ్యారు. కార్యక్రమంలో యాదవ సంఘం కులపెద్దలు మాదరబోయిన సతీష్, భాషబోయిన కుమార్, తొట్టె ఆగయ్య, నాగరాజు, బండి శ్రీను, బండి వరదరాములు, తొట్టె ప్రవీణ్, కులసంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సంఘం పెద్దలు